క్లుప్తంగా

4న వైభవ వేంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

తగరపువలస: భీమిలి మండలం తాటితూరులో ఈ నెల 4న శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామి విగ్రహం, పసిడి కలశ ప్రతిష్ఠించనున్నారు. అంపోలు శ్రీనివాసశర్మ, ఆరవెల్లి రాంబాబు శర్మ ఆధ్వర్యంలో సోమవారం నుంచి ప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. చివరి రోజైన గురువారం మధ్యాహ్నం ఆలయ ఆవరణలో భారీ అన్నసమారాధన నిర్వహించనున్నారు.

వైభవంగా ధ్వజస్తంభాల ప్రతిష్ట



చంద్రశేఖర ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్టిస్తున్న భక్తులు

భీమునిపట్నం: భీమిలిలోని భ్రమరాంబిక సమేత చోడేశ్వర స్వామి, సుందరి సమేత చంద్రశేఖర స్వామి దేవాలయాల ధ్వజ స్తంభాలను సోమవారం వైభవంగా ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, యంత్రస్థాపన, పూర్ణాహుతి, కళాన్యాసము, శాంతి కళ్యాణం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. దాతలు యరబాల తాతారావు, నాగమణి, గుగ్గిళ్ల గురునాథ గుప్త, విజయలక్ష్మి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న ట్రస్టు నిర్వాహకులు

కొమ్మాది : వేసవి ప్రారంభం కావడంతో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఎండాడ – రుషికొండ మార్గ మధ్యలో అనన్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షుడు శాఖరి మురళీ కృష్ణ మాట్లాడుతూ చలివేంద్రంలో మజ్జిగతోపాటు అరటిపళ్లు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శాఖరి శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బొగ్గుల తయారీ పొగతో ప్రాణాంతక వ్యాధులు

తగరపువలస: ఆనందపురం మండలం పందలపాకలో నివాసాల మధ్య బొగ్గుల కోసం కలపను కాలుస్తుండడంతో వెలువడే పొగ ప్రాణాలను హరిస్తోందని పంచాయతీ వాసులు వాపోతున్నారు. తరచూ వెలువడుతున్న పొగ కారణంగా పదుల సంఖ్యలో ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయం, లంగ్స్ – బ్రెస్ట్, లివర్ క్యాన్సర్లతో బాధితులు ఆస్పత్రులను ఆశ్రయించి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మండల పరిషత్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామని గ్రామస్తులు తెలిపారు. నివాసాలకు దూరంగా కర్రలు మండించే బొగ్గు కేంద్రాలను తరలించాలని పందలపాక గ్రామస్తులు కోరుతున్నారు.

'శ్రీకృష్ణ' విద్యార్థుల సత్తా

తగరపువలస : ఇటీవల ప్రకటించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం డిగ్రీ 3, 5వ సెమిస్టర్ ఫలితాల్లో చిట్టివలస శ్రీకృష్ణా డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఎంపీసీఎస్ ఐదో సెమిస్టర్‌లో ఎం.లోహిత 9.30, ఎ.హరిత, బి.గాయత్రి, ఎం.వెంకటలక్ష్మి 9.20 పాయింట్లు సాధించినట్లు కరస్పాండెట్ బి.నరసింగరావు తెలిపారు. అలాగే మూడో సెమిస్టర్‌లో ఎ.కుందన ఆదిశ్రీ 9.26, ఎస్.తేజశ్విని 9.15 పాయింట్లు సాధించారన్నారు. 20 మంది విద్యార్థులు 9 పాయింట్లు, 50 మంది 8 పాయింట్లకు పైగా సాధించారన్నారు. వీరిని ప్రిన్సిపాల్ జె.సతీష్ కుమార్, అధ్యాపకులు అభినందించారు.

భూ కబ్జాదారులకు ఓట్లు వేయొద్దు

- నియోజకవర్గాలు మారితే ఓట్లు పడతాయనుకోవడం అవివేకమే
- ఇళ్ల వద్దకే పింఛన్ల పంపిణీకి చంద్రబాబు ఆటంకాలు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



శ్రీనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



ఎన్నికల ప్రచారంలో భాగంగా రామన్నపేట సర్వీస్‌రోడ్డులో వైఎస్సార్ సీపీ శ్రేణులతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస : ఓట్ల కోసమే టీడీపీకి చెందిన భూ కబ్జాదారులు, క్రిమినల్స్ మళ్లీ ప్రజల ముందుకు వస్తున్నారని... వారి నుంచి మీ ఆస్తులు కాపాడుకోవాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సూచించారు. అటువంటి వారికి ఓట్లు వేయొద్దని కోరారు. జీవీఎంసీ ఒకటో వార్డు శ్రీనగర్, పాత లోకల్ ఆఫీసు వీధి, రామన్నపేట, మసీదు సెంటర్, గాంధీబొమ్మ వీధి, రాజవీధి, రామవీధిలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు టీడీపీ అధికారంలో వున్నప్పుడు, 2019 నుంచి 2024 వరకు ప్రతిపక్షంలో వున్నప్పుడు ఆ పార్టీ నాయకులకు భీమిలి నియోజకర్గ ప్రజల సమస్యలు పట్టలేదన్నారు. గంటా గత ఐదేళ్లలో ఐదుసార్లు కూడా ఉత్తర నియోజకవర్గంలో ప్రజలకు ముఖం చూపలేదన్నారు. ప్రజలు ఆయన్ను కలిసి సమస్యలు చెప్పుకోవాలంటే ముందుగా ఆయన తాబేదార్లను కలవాల్సి వుంటుందన్నారు. నియోజకవర్గాలు మార్చినంత మాత్రాన ఓట్లు పడతాయనుకోవడం అవివేకమన్నారు. సీఎం వైఎస్ జగన్ చేసే మంచి పనులు ఇన్నాళ్లు అడ్డుకున్న చంద్రబాబు... ఇప్పుడు ఏకంగా పింఛన్ల పంపిణీకి ఆటంకాలు కలిగించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.50 లక్షల మంది వలంటీర్లకు ప్రత్యామ్నాయం చూపడం కష్టతరమన్నారు.

వైఎస్ కుటుంబంతోనే ముస్లింలకు మేలు

ముస్లింలకు రూ.90 లక్షలతో షాదీఖానా, ఖబరస్తాన్ వంటి వసతులు కల్పించిది సీఎం జగన్ ప్రభుత్వమేనన్నారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి అమలు చేశారన్నారు. పొరపాటున కూటమి అధికారంలోకి వస్తే ముస్లింలకు కల్పించిన రిజర్వేషన్లు ఎత్తివేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లింలకు వైఎస్ కుటుంబమే మేలు చేసిందన్నారు. చంద్రబాబుకు విశాఖ రాజధానిగా పనికిరాకపోయినా ఉత్తరాంధ్ర ప్రజల ఓట్లు కావాలన్నారు. ఓట్లు, సీట్లు అడిగే దమ్ము, ధైర్యం సీఎం జగన్‌కే ఉందన్నారు. చంద్రబాబు ఎల్లప్పుడూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలపై అక్కసు వెళ్లగక్కుతుంటే... సీఎం వైఎస్ జగన్ అక్కున చేర్చుకుని అండగా నిలిచారన్నారు. భీమిలిలోని నాలుగు వార్డుల్లో సంక్షేమ పథకాల కోసం రూ.400 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రచారంలో కో ఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, పార్టీ వార్డు అధ్యక్షులు జగుపల్లి ప్రసాద్, చిల్ల భాస్కరరెడ్డి, అల్లిపల్లి నరసింగరావు, ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్, శిల్లా వంశీరెడ్డి, తమ్మిన కూర్మారావు, సీనియర్ నాయకులు తమ్మిన నరసింగరావు, కొప్పల రమేష్, పందిరి విజయ్, కదిరి ఎల్లాజీ, సిమ్మల ప్రసన్న, గండ్రేటి ఈశ్వరరావు, చిల్ల ప్రమీల, నమ్మి మాధవ, జగన్నాథ ఎల్లాజీ, చేట్ల శ్రీనివాసరెడ్డి, చిల్ల సూర్యనారాయణరెడ్డి, లెంక రమేష్, గిడుతూరి మురళి, చిల్ల గణేష్‌రెడ్డి, మునకాల ఆదినారాయణ, నీలాపు రామిరెడ్డి, పూర్ణ, చేట్ల నరసింగరెడ్డి, చిల్ల సూరిబాబు, జీరు శ్రీనివాసరెడ్డి, కొప్పల కృష్ణ, శీరపు శ్రీరాములు, జీరు పద్మ, చేట్ల అప్పలసూరమ్మ, శీరపు నరసింహారావు, భాగం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



మసీదు వీధిలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

వలంటీర్లపై కక్ష కట్టడం దారుణం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

- చంద్రబాబు జీవితమంతా కుట్రలే
- వైఎస్సార్‌సీపీ జోలికొస్తే 'గంటా'కు తీవ్ర పరిణామాలు
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం : వలంటీర్లపై కక్ష కట్టి పింఛనుదారులకు పింఛన్ల నగదు అందకుండా చంద్రబాబు అడ్డు పడడం చాలా దారుణమని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం తన క్యాంపు కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులకు వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పింఛన్ల నగదు అందించే మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. అప్పటి నుంచి ప్రతీ నెల ఒకటిన లబ్ధిదారులకు పింఛన్ల డబ్బులు అందేవన్నారు. దీన్ని చూసి మొదటి నుంచి చంద్రబాబు ఓర్వలేకపోతున్నాడని, ఇప్పుడు ఎన్నికల సంఘానికి తన అనుచరులతో ఫిర్యాదులు చేయించి వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. దీనివల్ల నడవలేని, మంచంపై నుంచి లేవలేని పింఛనుదారులు సచివాలయాలకు వెళ్లి ఎలా పింఛన్ల నగదు తీసుకుంటారని ప్రశ్నించారు. ఎండాకాలంలో సచివాలయాలకు వెళ్లి పింఛన్ల నగదు తీసుకోవడం చాలా కష్టంతో కూడినదన్నారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం పునరాలోచించాలని కోరారు. పేదలపై ఇంతలా చంద్రబాబుకక్ష కట్టడం ఘోరమన్నారు. ఆయన జీవితమంతా ఇతరులపై కుట్రలు, కుతంత్రాలు, వెన్నుపోట్లు పొడవడమేనని మండిపడ్డారు. బాబు మేక వన్నె పులిలాంటి వాడని, వలంటీర్లపై ఫిర్యాదు చేయించి ఇప్పుడు పింఛన్లు సక్రమంగా అందివ్వాలని రెండు నాల్కల ధోరణిని ప్రదర్శిస్తున్నాడన్నారు. ప్రజలంతా బాబును ఛీత్కరించుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో బుద్ధి చెబుతారన్నారు. వలంటీర్లు అందించే సేవలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, కరోనా సమయంలో వారి పనితీరును ప్రధాని మోదీ కూడా ప్రశంసించారని గుర్తు చేశారు.

వైఎస్సార్ సీపీ జోలికొస్తే తీవ్ర పరిణామాలు

టీడీపీ తరఫున భీమిలిలో పోటీ చేస్తున్న గంటా శ్రీనివాసరావు వైఎస్సార్‌సీపీ జోలికొస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వుంటుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఇక్కడి నుంచి కొందరు అక్కడకు వెళ్లినంత మాత్రాన తమకేం నష్టం లేదన్నారు. తమ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులను గంటా ప్రలోభపెడుతున్నారని, భయపెంచి పార్టీ మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. తమ పార్టీ నాయకులను భయపిస్తే సహించేది లేదని, తీవ్ర పరిణామాలు వుంటాయని హెచ్చరించారు. విలువలు లేని వ్యక్తి గంటా శ్రీనివాస్ అని, గతంలో ఇక్కడ వున్నంత కాలం ఒక్క మంచి పనీ చేయలేదన్నారు. గత ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో గెలిచి అక్కడి ప్రజలను కూడా ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కేవలం ఆక్రమణలు, అన్యాయాలు చేయడం తప్ప మంచి చేయలేదని ఆరోపించారు. ఇప్పుడు మళ్లీ భీమిలిలో పోటీచేస్తున్నా ప్రజలు ఏమాత్రం పట్టించుకోరని, ఆయనపట్ల తీవ్ర వ్యతిరేకత వుందన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో వైవీ సుబ్బారెడ్డి, బొత్స ఝాన్సీలక్ష్మి, ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పద్మనాభం : మండలంలోని నేరెళ్లవలస ఉప సర్పంచ్ పాశి లక్ష్మణరావు టీడీపీ నుంచి, 55 మంది కార్యకర్తలు జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. రెడ్డిపల్లిలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వీరికి వైఎస్సార్ సీపీ రీజినల్ కో – ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, విశాఖపట్నం ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, పార్టీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ ఈర్ల రాజేశ్వరి పాల్గొన్నారు.

జగన్‌నే మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలి

వైఎస్సార్ సీపీ రీజినల్ కో - ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి



ప్రచార రథంపై వైవీ సుబ్బారెడ్డి, బొత్స ఝాన్సీలక్ష్మి, ముత్తంశెట్టి శ్రీనివాసరావు



సమావేశానికి హాజరైన కార్యకర్తలు

పద్మనాభం : సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాభిమానం కలిగిన నాయకుడని వైఎస్సార్ సీపీ రీజినల్ కో – ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని రెడ్డిపల్లిలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్కడా అవినీతి లేకుండా అర్హతనే ప్రామాణికంగా తీసుకుని ఐదేళ్లు సంక్షేమ పథకాలు అందించారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలోనూ లేవన్నారు. నవరత్నాలు అమలు చేసి రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించారన్నారు. చంద్రబాబు జన్మభూమి కమిటీల ద్వారా ప్రజలను మోసం చేశారన్నారు. వైఎస్సార్ సీపీ విశాఖపట్నం ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ అడగకుండానే అన్నం పెట్టే వ్యక్తి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. మన పిల్లల భవిష్యత్ బాగుండాలంటే జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రిగా విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. భీమునిపట్నంలోనే పరిపాలన భవంతులు ఉన్నందున ఈ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన గంటా శ్రీనివాసరావు బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి తరఫున మళ్లీ ఎలా పోటీ చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. కూటమి అభ్యర్థులకు ఓటేస్తే విశాఖపట్నాన్ని ప్రైవేటీకరించేస్తారన్నారు.

గంటా అవినీతి అందరికీ తెలుసు

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ భీమునిపట్నం నియోజకవర్గంలో రూ.2500 కోట్లు, పద్మనాభం మండలంలో రూ.400 కోట్లు, రెడ్డిపల్లిలో రూ.34 కోట్లు అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చు చేశామన్నారు. గంటా అక్రమాలపై టీడీపీకి చెందిన మంత్రే సిట్‌కు ఫిర్యాదు చేశారంటే అతను ఏ స్థాయిలో అక్రమాలకు పాల్పడ్డారో అందరూ అర్థం చేసుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచారన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం, నాణ్యమైన విద్య అందిస్తున్నారన్నారు. ముందుగా వైవీ సుబ్బారెడ్డి, బొత్స ఝాన్సీలక్ష్మి, ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు పద్మనాభం జంక్షన్‌లో భారీగా జనంతో స్వాగతం పలికి ర్యాలీగా రెడ్డిపల్లి తీసుకెళ్లారు. అనంతరం వైవీ సుబ్బారెడ్డి, బొత్స ఝాన్సీ లక్ష్మిని నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు పసుపులేటి బాలరాజు, యువజన విభాగం రీజినల్ కో – ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివనందీష్‌బాబు, జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైస్ ఎంపీపీ ఈర్ల రాజేశ్వరి, పార్టీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, ఆనందపురం మండల అధ్యక్షుడు బంక సత్యం, సిరుగుడి ఆదినారాయణ, సుంకర బంగారప్పడు, మొకర అప్పలనాయుడు, మరగడ అప్పారావు పాల్గొన్నారు.

పాఠశాలకు నూతన గ్రంథాలయ భవనం



గ్రంథాలయ భవనంలో దివీస్ జనరల్ మేనేజర్ ఎం.ఎస్.ఎన్.రావు

తగరపువలస: భీమిలి మండలం తూడెం గ్రామంలో దివీస్ లేబొరేటరీ రూ.37.56 లక్షలతో నిర్మించిన నూతన గ్రంథాలయ భవనాన్ని సంస్థ జనరల్ మేనేజర్ ఎం.ఎస్.ఎన్.రావు సోమవారం ప్రారంభించారు. ఈ గ్రంథాలయ భవనం తరగతి గదికి, సైన్స్ ల్యాబ్‌కు కూడా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అప్పన్న, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ, దివీస్ సీఎస్ఆర్ మేనేజర్ డి.సురేష్‌కుమార్, ప్రతినిధులు ఎ.శ్రీనివాస్, పి.శేఖర్‌బాబు, కె.నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బెటాలియన్ వ్యవస్థాపక దినోత్సవాలు



సైనికులతో కరచాలనం చేస్తున్న బెటాలియన్ కమాండెంట్ బటేరియా

తగరపువలస : మండలంలోని పందలపాక 56వ బెటాలియన్ ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ వ్యవస్థాపక దినోత్సవం సోమవారం ఉత్సాహంగా నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ డీకే బటేరియా సైనికులను ఉద్దేశించి మాట్లాడారు. పదేళ్ల క్రితం స్థాపించిన ఈ బెటాలియన్ ఇప్పటి వరకు మూడుసార్లు సర్వోత్తమ బెటాలియన్‌గా ఎంపికైందని గుర్తు చేశారు. భవిష్యత్‌లో కూడా ఇదే విధంగా విధులు నిర్వర్తించాలని కోరారు. జవానులు, వారి కుటుంబ సభ్యులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు



భవానీప్రసాద్ పాండాకు జ్ఞాపిక అందజేస్తున్న డైరెక్టర్ అనితారావు

కొమ్మాది : నూతన క్రిమినల్ చట్టాలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో 4 రోజులపాటు నిర్వహించే అవగాహన ప్రసంగాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఒడిశాలోని కిట్ విశ్వవిద్యాలయం మానవ హక్కుల చట్టాల విభాగం చైర్మన్ ప్రొఫెసర్ భవానీ ప్రసాద్ పాండా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇండియన్ పీనల్ కోడ్ చారిత్రక నేపథ్యంతోపాటు భారతీయ న్యాయ సన్హితను వివరించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ ప్రొఫెసర్ అనితారావు, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు వ్యాక్సిన్లు వేయించాలి



పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్న పశు వైద్యులు

తగరపువలస : భీమిలి మండలం దాకమర్రి పశువైద్యశాల ఆధ్వర్యంలో వైద్యుడు కాంతికుమార్ పశు వ్యాధులపై రైతులకు సోమవారం అవగాహన కలిగించారు. పశువులు, దూడలకు అందించాల్సిన వ్యాక్సిన్లపై తెలియజేసి, సకాలంలో వేయించాలని సూచించారు. అనారోగ్యానికి గురయ్యే పశువులను ఆరోగ్యంగా ఉన్నవాటికి దూరంగా ఉంచాలన్నారు. చుట్టుపక్కల గ్రామాల్లోని మూడు నెలల వయసు పైబడిన దూడల వివరాలు వైద్యశాలకు తెలియజేయాలన్నారు. వైద్యురాలు హిమజ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో వుండే ముత్తంశెట్టినే గెలిపించండి



జీవీఎంసీ 5వ వార్డు డ్రైవర్స్ కాలనీ ప్రచారంలో పోతిన హనుమంతురావు, నాయకులు



శ్యామ్‌నగర్‌లో కరపత్రం అందజేస్తున్న పోతిన శ్రీనివాసరావు, తదితరులు



పీఎం పాలెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మధురవాడ: నిత్యం ప్రజలకు అందుబాటులో వుండే నాయకుడు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును గెలిపించుకుంటేనే అన్ని విధాలుగా అండగా వుంటారని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం చేశారు. జీవీఎంసీ 7వ వార్డు శ్యాంనగర్, ప్రియదర్శిని కాలనీ, తదితర ప్రాంతాల్లో ఏపీ నగరాలు కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు, 5వ వార్డు వైఎస్సార్ కాలనీలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతిన హనుమంతురావు ఆధ్వర్యంలో డ్రైవర్స్ కాలనీలో సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిచిన తర్వాత ఎక్కడుంటారో తెలియని నాయకులకంటే... ఏ కష్టం వచ్చినా ఆదుకునే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకే ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. 7వ వార్డులో ప్రచారంలో పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, కుడితి రామారావు, పసుపులేటి గోపి, బెల్లాపు పాపారావు, బంగారు ప్రకాశ్, శ్రీదేవి, తమ్మినేని వరలక్ష్మి, పెంద్ర అప్పన్న, జగ్గుపిల్లి నరేష్, మగ్గూరి వెంకటరావు, పోతిన శేషుబాబు, పోతిన హరి, ఎల్లాజీ, దాసరి భాను, దత్తి వాసు, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు. 5వ వార్డులో మధురవాడ డ్రైవర్స్ కాలనీ, కార్పెంటర్స్ కాలనీ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచారంలో పోతిన సురేష్‌కుమార్, సంతోష్, పూర్ణ, హరినాథ్ పాల్గొన్నారు.

పీఎం పాలెం : జీవీఎంసీ ఆరో వార్డులోని 46, 50వ నంబరు సచివాలయాల పరిధిలో వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం చేశారు. గత ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. పథకాలు, సచివాలయ వ్యవస్థ కొనసాగాలంటే సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం వుందన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డు అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, పోతిన యల్లాజీ, పోతిన సూరిబాబు, జామి శివకుమార్, గాయత్రినగర్ అప్పారావు, అనూష, వెంకటరమణా రెడ్డి పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

పీఎం పాలెం: జీవీఎంసీ 7వ వార్డు వుడా కాలనీలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పీఎం పాలెం పోలీసులు సోమవారం సాయంత్రం గుర్తించారు. మృతుని వయసు సుమారు 40 ఏళ్లు వుంటాయని, అంతకుమించి వివరాలు తెలియలేదన్నారు.

లక్ష్మీనారాయణస్వామికి బంగారు కవచం బహూకరణ



ఈవోకు కవచం అందజేస్తున్న దాత

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో కొలువుదీరిన లక్ష్మీనారాయణ స్వామికి బంగారు కవచాన్ని నగరంలోని మురళీనగర్ ప్రాంతానికి చెందిన జయశ్రీ అనేదాత దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తికి అందజేశారు. అలాగే ఒక అజ్ఞాత భక్తురాలు శ్రీదేవి,భూదేవి అమ్మవార్లకు బంగారు మంగళ సూత్రాలు కానుకగా అందజేశారు.